## పైప్ లైన్ పనుల కోసం రోడ్డు తవ్వారు.. వదిలేశారు.. ప్రమాదాలు జరుగుతున్నాయి







**-సంఘీ స్వామి యాదవ్, చిలుకా నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి**

చిలుకా నగర్, ఫిబ్రవరి 14 ( వాస్తవ తెలంగాణ ):జిహెచ్ఎంసి, జలమండలి అధికారుల నిర్లక్ష్యంగా మూలంగా ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని చిలుకా నగర్ చౌరస్తాలో మంచినీటి పైప్ లైన్ పనుల కోసం రోడ్డును తవ్వి వదిలేసారని చిలుకా నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంఘీ స్వామి యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ నాంపల్లి అశోక్ లు ఆరోపించారు. చిలుకా నగర్ చౌరస్తా ప్రాంతంలో మంచి నీటి పైప్ లైన్ కోసం రోడ్డుని తవ్వి వదిలేసి ఆరు మాసాలవుతోందని దానివల్ల ప్రజలు ఇబ్బందుల పాలు అవుతున్నారని తెలిపారు. రోడ్డును తవ్వేసి వదిలి వేయడం వల్ల అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డును తవ్వి వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్న విషయం అధికారులకు తెలిసిన ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారని వారు వివరించారు. దిల్కానగర్ చౌరస్తా ప్రాంతం కావడం వల్ల రాకపోకలు రద్దీ ఉండడం ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఏర్పడుతోందన్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు స్పందించి రోడ్డు పైపులైన్ పనులను పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గోఖలే నగర్ లో రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





హబ్సిగూడ, ఫిబ్రవరి 14 ( వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడ డివిజన్ పరిధిలోని గోకలి నగర్ లో నూతన రోడ్డు పనులను హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కాంట్రాక్టర్ క్యూరింగ్ పనులను దగ్గరుండి చూడాలని సూచించారు. రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు పనులు పూర్తయిన తర్వాత రోడ్డుకు ఇరువైపులా మట్టిని చదును చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ . ఈ.నాగేందర్ , డి ఈ నాగమణి , ఏ ఈ. సాయి కిరణ్ , వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్ లో చేర్చుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు- కాంగ్రెస్ నేతలు,



-గాంధీభవన్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం
-అవకాశ రాజకీయాలు చేసే ధన్ పాల్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవద్దు,
-కాప్రా సర్కిల్ సీనియర్ కాంగ్రెస్ నేతల హెచ్చరిక

కాప్రా , ఫిబ్రవరి 14 ( వాస్తవ తెలంగాణ ): బీఆర్ఎస్ నాయకుడు,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు కె సీతారాంరెడ్డి, కొత్తఅంజిరెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, వెంకట్ రెడ్డి, కాసుల పోశయ్య గౌడ్ లు మాట్లాడుతూ గత పదేళ్లుగా బీఆర్ఎస్ అధికారాన్ని అనుభవించి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేసిన ధనపాల్ రెడ్డి బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే కాంగ్రెస్ లోకి వస్తాడంటే చూ-స్తూ ఎలా ఊరు కుంటామని అన్నారు. గతంలో కాంగ్రెస్ లో ఉన్న ధన్ పాల్ రెడ్డి తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే బీఆర్ఎస్ పార్టీలో చేరడం, మళ్లీ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన పార్టీకి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ధనపాల్ రెడ్డిని పార్టీ లోకి తీసుకుంటే పార్టీ కార్యాలయం గాంధీభవన్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్లినట్లు వారు తెలిపారు. ధన్ పాల్ రెడ్డికి (లీడర్ ) నాయకత్వ లక్షణాలు లేవని వారు విమర్శించారు.

## జనవాడ మెథడిస్ట్ చర్చి ఘటనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి







**-తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 14 ( వాస్తవ తెలంగాణ ): జనవాడా మెథడిస్ట్ చర్చి సంఘటనపై తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లూక్ విచారణ జరిపారు. తక్షణమే చట్టపరమైన కేసులు నమోదు చేయాలని, దోషులు ఒక్కరినీ వదలకుండా అందరినీ అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. చర్చిని ధ్వంసం చేసి, పాస్టర్, క్రైస్తవులు దళిత మహిళలు, పిల్లలపై జరిగిన దాడులను దళిత క్రైస్తవ దండోరా ఫౌండర్ ప్రెసిడెంట్ నాయకులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ ఖండించారు. బాధితులను ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ పరామర్శించారు. తక్షణమే బాదితులకు ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్సలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. క్రైస్తవులపై గాయపరిచిన హిందూ మతోన్మాదులు కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫోరమ్ ప్రదీప్ సామ్యూల్, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు మలాకి రత్నం , బారత క్రిస్టియన్ కౌన్సిల్ బిషప్ భాస్కర్ ముల్కల, కాంగ్రెస్ నాయకులు ఎస్తేరు రాణి, క్రైస్తవ దర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య తదితరులు డిమాండ్ చేశారు.

## ఘనంగా వసంత పంచమి సరస్వతీదేవి పూజా







**-పాల్గొన్న బిజెపి నేత మురళీధర్ రావు, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**

**రామంతపూర్, ఫిబ్రవరి 14 ( వాస్తవ తెలంగాణ ):**సరస్వతీ పూజా సమితి రామంతపూర్ వారి ఆధ్వర్యంలో బుధవారం పాండురంగ స్వామి గుడి దగ్గర సొంత పంచమి సందర్భంగా సం-స్వతి పూజ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ బిజెపి ఇన్ చార్జి మురళీధర్ రావు , రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు లు వసంత పంచమి సందర్భంగా సరస్వతీ పూజ కార్యక్రమాలలో పాల్గొని చిన్నపిల్లలకు సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ వసంత పంచమి అంటే చదవుల తల్లి సరస్వతీ దేవి పుట్టిన రోజు కాబట్టి వసంత పంచమిని సరస్వతి పంచమి అంటారని, ఈ పర్వదినాన విద్యాభ్యాసం ప్రారంభిస్తే ఉన్నత విద్యావంతులు అవుతారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి భారీ చేరికలు...







**ఉప్పల్ నియోజకవర్గంలో కాప్రా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు**

**ఉప్పల్, ఫిబ్రవరి 14 ( వాస్తవ తెలంగాణ ):**ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ లో బీఆర్ఎస్ ఖాళీ అవుతోంది. కాంగ్రెస్ పార్టీ కి మద్ధతుగా కాప్రా డివిజన్ నుండి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయి. తాజాగా మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనంపల్లి హనుమంత్ రావు ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి , కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,జంగయ్య యాదవ్,అంజి రెడ్డి ,సీత రామ్ రెడ్డి ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ల సమక్షంలో బి.ఆర్.ఎస్ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. మాజీ వార్డు సభ్యులు మచ్చ శ్రీకాంత్ గౌడ్, మైనారిటీ ప్రెసిడెంట్ ఎం.డీ.ఆలి, బీసీ సెల్ ఆర్గనైజర్ ప్రదీప్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జీ. సోమనాథ్ , సంయుక్త కార్యదర్శి జీ. మధు కుమార్, బి ఆర్ఎస్ కార్యకర్తలు గజెందర్ రావు, నరేందర్, నర్సింహ,శ్రీకాంత్ చారి,మహేష్,అనిత, శిరీష, సౌజన్య,వసంత, రుపా, అంజమ్మ, మదు, సుగుణ, శభిర్, శంకర్, మూర్తి,యాసిన్, రసిధ్,కిరణ్,రాజు,భగత్,పద్మ, బిక్షపతి,హరీష్, చంద్రయా, రెహమాన్,ముర్తుజా దాదాపుగా 150 మంది పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సరస్వతి మాత ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





చిలుకా నగర్, ఫిబ్రవరి 14 ( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్ లోని ధర్మపురి కాలనీలో షిరిడి సాయిబాబా ఆలయంలోని సరస్వతీ మాత ఆలయంలో ప్రత్యేక పూజ, హోమం కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ సకల విద్యా స్వరూపిణి పరాశక్తి జ్ఞానం ప్రధాయిని శ్రీ సరస్వతి దేవి అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు, అదేవిధంగా షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ, గణపతి సరస్వతి దేవి హోమ కార్యక్రమాన్ని కనుల పండగల జరిగిందని, అనంతరం అధ్యక్షులు మధుకర్ రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, మాణిక్ ప్రభు,భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ రావు, ప్రకాశం, పద్మ, స్రవంతి, విజలష్మి, భవానీ , లలిత, స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు.

## నిత్య జనగణమన కేంద్రంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :అంబర్ పేట్ నియోజకవర్గ పరిధి నల్లకుంట నిత్య జనగణమన కేంద్రంలో జ్ఞాన సరస్వతి దేవి జన్మ దినోత్సవమైన వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లైఫ్ కోచ్ డా. షాలిని జాదవ్, అతిథిగా యోగ కోచ్ శారద హాజ-రయ్యారు. జెండా కేంద్రంలో అలంకరించిన సరస్వతీ మాత చిత్రపటానికి పూజ చేసి అమ్మవారిని స్తుతించారు. శాలిని జాదవ్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. శాలిని జాదవ్ ను ఎడ్యుకేషనల్ ఎక్స్ పర్ట్ డివన్ రావు శాలువాతో సన్మానించారు. ఆమె వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలిని జాదవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, విద్యా, ఆరోగ్య, సామాజిక అంశాల సమకాలీనత గురించి చర్చించారు. ప్రతి హృదయం బద్దలైన రోజు ఇది: సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్ పర్సన్ శాలిని జాదవ్ 2019 వ సంవత్సరం ఫిబ్రవరి 14 వ తేది గుర్తొస్తే ప్రతి భారతీయుడి గుండె బరువెక్కుతుందని సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్ పర్సన్ శాలిని జాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఆర్ పిఎఫ్ కాన్వాయ్ లక్ష్యంగా కాశ్మీర్ లోని పుల్వామా సమీపంలో సూసైడ్ బాంబర్ కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 40 మంది జవాన్లు అమరులయ్యారు. ఈ వార్త విన్న ప్రతి ఒక్కరి హృదయం బద్దలైంది. జైషే మహ్మద్ చేసిన ఈ మారణహోమంతో యావత్ భారతావని కళ్లు చెమర్చాయి. ఉగ్రమూకను, వారిని ఉసిగొల్పే పాక్ను ప్రపంచపటంలో లేకుండా చేయాలన్నంత కోపం ప్రతి ఒక్కరికీ వచ్చింది. కార్యక్రమంలో వందే ప్రజ శ్రీనివాస్, మిల్లెట్స్ యాక్టివిస్టు డా. పురం మాణిక్యం గుప్త, ఉపేంద్ర ప్రసాద్ దుబే, పురం బాలకృష్ణ పాల్గొన్నారు.

# చుంచులూరులో ఘనంగా వసంత పంచమి వేడుకలు.



మర్రిపాడు(ఇదినిజం ప్రతినిధి) :చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదిన సందర్భంగా వసంత పంచమి వేడుకలను చుంచులూరు ఉన్నత పాఠశాల ఆవరణలోని సరస్వతి దేవి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు సరస్వతీ దేవి కి పలు రకాల అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం వల్ల విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# వైసీపీతోనే నా ప్రయాణం..పార్టీ మారే ఆలోచనే లేదు

**- నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి.**



నెల్లూరు(ఇదినిజం బ్యూరో ఇంచార్జ్) :వివిధ ప్రచార మాధ్యమాలలో, సామాజిక మాధ్యమాలలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీ మారుతున్నారు అనే అసత్య ట్రోల్లింగ్స్ పై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఓ స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. బుధవారం నెల్లూరులోని తన కార్యాలయంలో మీడియాతో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ వైస్సార్సీపీని వీడేదిలేదని, నా ప్రయాణం వైసీపీతోనే కొనసాగుతుందని, నెల్లూరు రూరల్ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తాను నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఒక నూతన డ్రామాకు నాంది పలికి తనపై అసత్య ప్రచారాలను ట్రోల్ చేయడం మొదలుపెట్టారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను ఇప్పటికే అనేకసార్లు పార్టీ మార్పుపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ఖండించడం జరిగిందని, మళ్లీ కూడా చెబుతున్నాను అటువంటి అసత్య ట్రోలింగ్ ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. తాను ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాగుంట శ్రీనివాసరెడ్డిలను కలిసిన మాట వాస్తవమేనని, వారిని పార్టీ విడవద్దని చెప్పిన మాట కూడా వాస్తవమేనని అయితే నిర్ణయం వారికే వదిలిపెట్టామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. తమ పార్టీ అధినాయకులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసి ఆయన నిర్ణయం మేరకు ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగానే పోటీ చేస్తానని ఇందులో ఎటువంటి అనుమానాలు, సందేహాలు అవసరం లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఒకరిపై అసత్య ట్రోలింగ్ ప్రచారం చేసేముందు కొంచెం విజ్ఞతతో ఆలోచించడం మంచిదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు.

# పేద, మధ్యతరగతి ప్రజల పక్షపాతి సీఎం జగనన్న

**- ఎంపీ ఆదాల.**

**15 500 టిడ్కోగృహాల తాళాలను లబ్ధిదారులకు పంపిణీ.**



నెల్లూరు(ఇదినిజం బ్యూరో ఇంచార్జ్) :పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ వారి మన్ననలు పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అల్లీపురం గ్రామంలో ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన



15,500 గృహాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఆదిమూలపు సురేష్ లతో కలిసి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత ఇంటిని పొందేందుకు వేలాదిగా విచ్చేసిన లబ్ధిదారులను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రసంగించారు. నిత్యం పేద, మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, సంక్షేమ ఫలాల ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా మహిళల ఖాతాలోకి జమచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఇంత పెద్ద సంఖ్యలో 15,500 గృహాలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించి లబ్ధిదారులకు అన్ని మౌలిక వసతులు కల్పించి అందించడం బహుశా రాష్ట్ర చరిత్రలో గొప్ప శుభ పరిణామంగా భావించవచ్చని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి కావాలో...?? నిత్యం ప్రజలకు అబద్ధాలు చెబుతూ మోసం చేసే ముఖ్యమంత్రి కావాలో...?? ప్రజలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న లిరాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు ప్రసంగిస్తూ వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంయుక్తంగా ప్రజలను కోరారు. వివాదరహితులు, అజాతశత్రువు, ఎప్పుడు తన నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు కోసం అభివృద్ధి కోసం ఆరాటపడే ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి లాంటి మంచి వ్యక్తి నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలకు దొరకడం అదృష్టమని అటువంటి మంచి వ్యక్తిని రానున్న ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కానుక ఇవ్వాలని ఇరువురు మంత్రులు పిలుపునిచ్చారు. ఇంతవరకు ఎటువంటి సొంత గృహము లేని తమకు సొంత ఇంటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి వైయస్



జగన్మోహన్ రెడ్డికి కరతాలధ్వనులతో గృహాలు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ కోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మొయిల్లా గౌరీ, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, పొట్లూరు జయవర్ధన్ రూరల్ నియోజకవర్గం కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు టిడ్కో ఎండి, డైరెక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# జగన్మోహన్రెడ్డి అరాచక పాలనకు చమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయ్



ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని చంచల్ బాబు అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని త్వరలోనే వైసిపి పార్టీ ఖాళీ కాబోతోందని జిల్లాలో పది స్థానాలు తెలుగుదేశం పార్టీ గెలుపు తధ్యమని నిత్యవసర వస్తువులు కరెంటు చార్జీలు ఆర్టీసీ చార్జీలు మద్యం ధరలు ప్రజలు విసిగి వేసారి పోయారని రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఉందని వైవి సుబ్బారెడ్డి హైదరాబాదును రాజధానిగా ఉండాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎప్పుడు ఎన్నికలు వస్తాయో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల పార్టీ అధ్యక్షులు బయన్న యాదవ్ టి ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మా భాష సురేష్ . రాజా బాల అంకయ్య మస్తాన్ రామ్మోహన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్ లో అంగన్వాడి కార్యకర్త కుమారుడి సత్తా



ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి :జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఉదయగిరి మండలం కోటాయిపల్లి గ్రామానికి చెందిన దుద్దుకూరి మోహన్ 93. 20% సాధించారు తండ్రి దద్దుకూరు రవి కూలి కాగా తల్లి దుద్దుకూరు ప్రసన్న అంగన్వాడి కార్యకర్త వీరిది సాధారణమధ్యతరగతి కుటుంబం తండ్రి రోజువారి కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నారు తన ఇద్దరు బిడ్డల ఉన్నత చదువుకి తోడ్పడుతున్నారు జేఈఈ మెయిన్స్ లో అత్యధిక మార్కులు తెచ్చుకున్నందుకు గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేశారు

# వై.సి.పి ప్రభుత్వం దుర్మార్గాలకు పరాకాష్ట మాజీమంత్రి సోమిరెడ్డి.



నెల్లూరు(ఇదినిజం ప్రతినిధి) :వై.సి.పి ప్రభుత్వంలో దుర్మార్గాలు,అక్రమాలు చేయటం తప్ప,అభివృద్ధి చేయడం చేతకాదు అని మాజీమంత్రి సోమిరెడ్డి విమర్శించారు.రాజకీయ జీవితంలో ప్రజలకు సేవ చేయలే తప్ప ప్రజలపై దౌర్జన్యం కాదని ప్రభుత్వం నీ సొత్తు కాదు కాకాని అని ధ్వజమెత్తిన సోమిరెడ్డి ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు మండలంలోని పొట్లపూడి గ్రామంలో బుధవారం,లేబూరు కృష్ణారెడ్డి, నాసిన గిరీష్ ఆధ్వర్యంలో దళిత యువకులు నావూరు శివకృష్ణ, ఈదూరు సుకుమార్ కు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సోమిరెడ్డి అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ అధికారం అనుభవిస్తూ మీరు ప్యాలెస్ లో ఉంటూ నిరుపేదలు చెట్ల కింద బ్రతకాల అని కాకానిపై విమర్శలు గుప్పించారు.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కట్టిన ఇల్లుకు బిల్లులు ఆపటం దారుణమన్నారు. ఇలాంటి దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని,సర్వేపల్లి లో వైసిపి దౌర్భాగ్యాలకు ఎస్సీ ఎస్టీ బీసీలు బలవుతున్నారని, దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది ఏం లేదన్న సోమిరెడ్డి ప్రజలు ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, ఇసుక పాలెం సర్పంచి ఇంగిలాల చైతన్యకుమార్, యువత పాముల హర్షవర్ధన్,శివయ్య నాయుడు,వెంకయ్య,సొరకత్తి శ్రీనివాసులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా రామిరెడ్డి..?

**కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా వంకి ???**



నెల్లూరు(ఇదినిజం బ్యూరో ఇంచార్జ్) :శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లో రోజు రోజుకు సమీకరణాలు మారుతున్నాయి ఎమ్మెల్యే ల జాబితా రాష్ట్రవ్యాప్తంగా తుదిమెరుగులు పార్టీ అధిష్టానం దిద్దుతున్న నేపథ్యంలో కావలి కూడా ఇందులో చోటుచేసుకున్నట్లు పార్టీ వర్గాల విశ్వసనీయమైన సమాచారం. ఆ క్రమంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే గా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని స్తాన చలనం కదిలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.కందుకూరు సీటుకు ఇటీవల తన ఇద్దరు కుమార్తెలతో కలసి కందుకూరు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ని వెంటపెట్టుకొని పార్టీ లో చేరిన అదిశంకర గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ప్రపోజల్ చేసినట్లు సమాచారం బీసీ కోట కింద వంకి పెంచలయ్య లేదా ఆయన కుమార్తె డా.ఐశ్వర్యను ఏవిరినో ఒకరిని పోటీ చేయించాలని ఆలోచిస్తున్నారు. కావలి సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి వ్యతిరేక పవనాలు వీసస్తున్నాయని అధిష్టాన నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాల భోగట్టా.గతంలో కావలి ఎమ్మెల్యే గా ప్రస్తుత రాజ్యసభ సభ్యులుగా ఉన్న బీద మస్తాన్ రావు కూడా కావలి లో గెలుపొంది ఉండడం వంకి పెంచలయ్య బీద మస్తాన్ రావు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆయన మద్దతు పూర్తి స్థాయిలో వంకి కి ఉంటుందన్న అభిప్రాయం అధిష్టానంలో చర్చిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు కందుకూరులో ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న మానుగుంట మహీధర్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఒకే సామాజికవర్గం కావటం కందుకూరు గెలుపు సులభం అవుతుందన్న పరిస్థితిలో అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చినట్లు భోగట్టా .ఈ మేరకు అధిష్టాన నిర్ణయం ఏ విదంగా ఉంటుందో చూడాలిమరి.

# దీర్ఘసుమంగళీభవ.

**- నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ, రమాదేవి దంపతులు.**



నెల్లూరు(ఇదినిజం ప్రతినిధి) :నూతన దాంపత్యజీవితం అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో నిండునూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని పలువురు నూతన వధువరులను మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ పొంగూరు నారాయణ మనసారా ఆశీర్వదించారు. నెల్లూరులోని పలు కళ్యాణమండపాల్లో జరిగిన వివాహవేడుకల్లో డాక్టర్ పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవి సమేతంగా పాల్గొని నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు. నెల్లూరులోని రవీంద్రనాథ్‌ఠాగూర్ కళ్యాణమండపంలో జరిగిన షాలినిశ్వేత, అమల్‌నాగ్ వివాహంలో వారు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. అదేవిధంగా నవాబుపేటలోని నాయీబ్రాహ్మణ కళ్యాణమండపంలో జరిగిన ఏకాబత్తిన సురేష్, సాయిలిఖిత పెళ్లి వేడుకలకు మాజీ మంత్రి నారాయణ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువరులను ఆశీర్వదించి దీవించారు. అనంతరం ఎన్‌టీఆర్ నగర్ జీఎస్ఆర్ కళ్యాణమండపంలో జరిగిన విక్రమ్, మౌనిక వివాహమహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు నూతన వధువరులను మనసారా ఆశీర్వదించారు. సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ సందర్భంగా ఆయా వివాహమహోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులను పెళ్లిపెద్దలు, కుటుంబసభ్యులు సాదరంగా ఆహ్వానించి మర్యాదలు చేశారు. ఈ క్రమంలో డాక్టర్ పొంగూరు నారాయణ అందరినీ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. యువత నారాయణతో పోటోలు తీసుకునేందుకు పోటీపడ్డారు.

# వైసీపీ గెలుపు కోసం కృషి చేయండి మేకపాటి



ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి :20 24 సాధారణ ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు బుధవారం ఉదయగిరి పట్టణంలోని ప్రముఖ దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం పలు వీధులలో ప్రకటించారు ప్రతి వీధికి వీధికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## అభయ ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు మేకపాటి



ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి : దుత్తలూరు మండల పరిధిలోని వెంకటం పేట లో వెలిసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంములో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా ప్రత్యేక పూజలు నిర్వహించుతున్నారు

# కాంగ్రెస్ పార్టీ బలపేతానికి కృషి దుద్దుకురి రమేష్ నాయుడు



ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దుద్దుకూరు రమేష్ నాయుడు పేర్కొన్నారు మంగళవారం సాయంత్రం ఉదయగిరి మండలంలో బూత్ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని మండలాలలో పార్టీ నేతలను సమన్వయం చేసుకోవడం జరిగిందన్నారు పార్టీలో పనిచేసే కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు

## జన్వాడ గ్రామంలో దళితులపై దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :ఎన్ని చట్టాలు ఉన్నా దళితులపై అఘాయిత్యాలు, దాడులు ఆగడం లేదని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ మండిపడ్డారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో దళితులపై, చర్చ్‌పై ఆర్ఎస్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతల దాడులకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా దళితులపై వేధింపులు, దాడులు ఆగడం లేదని మండిపడ్డారు. దళితులపై వివక్ష, వేధింపులు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నాయని, దళితుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో దళితులపై దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయని, దాడులు ఆగేవారకు దళిత సంఘాల పోరాటం ఆగదన్నారు. శంకర్ పల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో దళితులపై దాడులకు పాల్పడిన వ్యక్తుపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు అంబేద్కర్ యువజన సంఘాలు అండగా ఉంటామని, వారి పక్షాన పోరాడుతామన్నారు. పోలీసులు విచారణ చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## సీసీ రోడ్డు కూ శంకుస్థాపన చేసిన నాగారం చైర్మెన్ చంద్రారెడ్డి..

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని16 వ వర్డ్ చండిశ్వరీ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 4.50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి నాగారం మున్సిపాలిటీ చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ బాదనపురం శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.



## పుల్కల్ నూతన ఎస్సైగా శ్రీకాంత్

వాస్తవ తెలంగాణ న్యూస్ :పుల్కల్ నూతన ఎస్సైగా శ్రీకాంత్ బుధవారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు. వీరు సంగారెడ్డి జిల్లా కంది మండలంలో పనిచేశారు. అక్కడినుండి బదిలీపై పుల్కల్ కు వచ్చారు .అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టి సిబ్బందితో పుల్కల్ ఉమ్మడి మండల పరిస్థితిపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణ పట్ల ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించ రాదన్నారు .ఉమ్మడి మండలంలో ప్రతి గ్రామంలో గ్రామ ప్రజల సహకారాలు తీసుకొని పనిచేయాలన్నారు. అలా చేసినప్పుడే ఫ్రెండ్లీ పోలీస్ లకు గౌరవం లభిస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని ఆయన అన్నారు.



## స్మశాన వాటికలో పసికందు లభ్యం

**-ప్రాణాలతో కాపాడిన గ్రామస్తులు**
**-చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ రవి కుమార్:పుల్కల్ మండలం అన్యం పుణ్యం ఎరుగని పసికందును ఓ కసాయి తల్లి జన్మనిచ్చి కొన్ని గంటలకే అట్టి పసికందును ఒక దుప్పట్లో కత్తి రాళ్ల కుప్పలో పెట్టి దానిపై ఒక రౌతును కూడా పెట్టింది ఇంత కిరాతకురాలు ను ఉరి శిక్ష వేయవలసిందే అని గ్రామస్తులు అంటున్నారు .ఈ సంఘటన పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున ఆ గ్రామ నడిబొడ్డులో ఉన్న ముస్లిం స్మశాన వాటికలో చోటుచేసుకుంది గ్రామస్తుల కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన ఒక మహిళ పెళ్లి కాకముందే బిడ్డను కనడం తో కన్న బిడ్డను కడతేర్చేందుకు సిద్ధం అయినా అట్టి మహిళను ఆ గ్రామ మహిళలు ఆమెపై దాడి చేశారు .విషయం పుల్కల్ పోలీసులకు తెలవడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అట్టి పసికందు మగ బిడ్డ కావడం తో సంతానం లేని వారు తమకంటే తమకు అట్టి బిడ్డను ఇవ్వాలని పోలీసులను ప్రాధేయపడ్డారు కానీ



పుల్కల్ ఎస్సై క్రాంతి కిరణ్ తల్లి బిడ్డలను చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .అట్టి పసిబిడ్డకు పూర్తి వైద్యం అందాక గ్రామ పెద్దల సమక్షంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. అప్పటివరకు ఏ ఒక్కరు కూడా ఆసుపత్రికి వెళ్ళవద్దని సూచించారు.

## సంగారెడ్డి జిల్లా డిపిఓగా సాయిబాబా బాధ్యతలు స్వీకరణ

వాస్తవ తెలంగాణ సంగారెడ్డి న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి డిపిఓగా సాయిబాబా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందుగా పనిచేస్తున్న డిపిఓ సురేష్ మోహన్ నల్గొండ జిల్లాకు బదిలీ అయ్యారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సాయిబాబా బదిలీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో గ్రామపంచాయతీ అధికారులు బాధ్యత విధులు నిర్వహించాలని సూచించారు అనంతరం సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.




## సంగారెడ్డి శ్రీ సరస్వతి శిశు మందిర్ లో సరస్వతి యజ్ఞం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో వసంత పంచమి పురస్కరించుకొని సరస్వతి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. సరస్వతి మాత జన్మ నక్షత్రమైన వసంత పంచమి పురస్కరించుకొని సంగారెడ్డి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు బలపాలు నోటుబుక్కులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ పుల్లూరు ప్రకాష్, అధ్యక్షులు బిపేట వెంకటేశం వనిత, క్లబ్ అధ్యక్షులు పద్మ పాల్గొన్నారు.



## సంగారెడ్డి భక్తజన సంద్రమైన కంది శ్రీ సరస్వతి ఆలయం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :వసంత పంచమి సందర్భంగా కంది మండల కేంద్రంలో కొలువైన శ్రీ సంస్వతి దేవి ఆలయం బుధవారం భక్తులతో కళకళలాడింది ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు అంకురార్పణలు అర్చనలు శాశ్వతంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేలాది మంది చిన్నారులకు అక్షర శ్రీకారం చేయించారు జిల్లా అదనం కలెక్టర్ అమ్మవారిని దర్శించుకుని పూజలను నిర్వహించారు పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అర్చకులు వేద ఆశీర్వాదాలు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు జ్ఞానోపతీ కలగజేస్తే మంచిదని వేద పండితులు తెలిపారు



## లిపుల్కల్ నూతన ఎంపీడీవోకు ఘన సన్మానం



వాస్తవ తెలంగాణ న్యూస్:పుల్కల్ ఎంపీడీవో గా నూతనంగా వచ్చిన శ్రీమతి సిహెచ్ ఆనంద్ మర్రి ఈమె మెదక్ జిల్లా నార్సింగ్ మండలంలో పనిచేశారు. అక్కడినుండి పుల్కల్ మండలానికి బదిలి పై వచ్చారు. ఆమెకు కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరిలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం ప్రారంభం

ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని పంచాయతీ బస్టాండ్ సమీపంలో ఉన్న అన్నపూర్ణ కాంప్లెక్స్ లో వైఎస్ఆర్సిపి కార్యాలయాన్ని జడ్పిటిసి మోడీ రామాంజనేయులు యాదవ్ మండల కన్వీనర్ గానుగ పెంట ఓబుల్ రెడ్డి ప్రారంభించారు జడ్పిటిసి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కొనసాగించేందుకు సమావేశాలు నిర్వహించేందుకు కార్యకర్తలందరూ ఒకచోట మాట్లాడుకునేందుకు ఈ కార్యాలయం ప్రారంభించామన్నారు ఈ కార్యక్రమంలో శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి ధర్వేశ్ సుభాని తదితరులు పాల్గొన్నారు



## గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అధికారి తనిఖీ

ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఫ్యామిలీ డాక్టర్ నోడల్ ప్రోగ్రాం అధికారి వైద్యులు దయాకర్ అకస్మికంగా తనిఖీ చేశారు ఆయన ఎం ఎల్ హెచ్ పి ఏ ఎన్ ఎం ఆరోగ్య కార్యకర్తలతో జాతీయ ఆరోగ్య కార్య క్రమాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు అనంతరం రికార్డు పరిశీలించారు మందుల స్టోర్ రూమ్ ని డెలివరీ గదులను ఆయన తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో గండిపాలెం వైద్యులు డాక్టర్ శివకల్పన ఆరోగ్య విద్య బోధకులు కలసపాటి వెంకటసుబ్బయ్య చెన్నయ్య ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు



## ట్రాక్టర్ అదుపుతప్పి టైర్ కింద నలిగిన ప్రాణం

ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని ప్రమాదవశాత్తు టాక్టర్ కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఉదయగిరిలో చోటుచేసుకుంది పోలీసులు వివరాల మేరకు గురవయ్య అనే రైతు మరో ఇద్దరు ఉదయగిరి కి ట్రాక్టర్లు వచ్చి తిరిగి దుత్తలూరు కి వెళుతున్నారు ఈ క్రమంలో ప్రమాదవశాత్తు టా క్టర్ టైర్ కింద పడి గురవయ్య మృతి చెందటంతో మిగిలిన ఇద్దరు ఇక్కడ నుంచి వెళ్ళిపోయారు గురవయ్య డాక్టర్ కనిపించకపోవడంతో మృతుని కుటుంబ సభ్యులు దుత్తలూరు పోలీస్ స్టేషన్లో కు సమాచారం అందించారు ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది



## ఉదయగిరి ఎస్సై కు ప్రశంసా పత్రం



ఉదయగిరి ఇది నిజం ప్రతినిధి :విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డికి ఎస్పి తిరుమలేష్ రెడ్డి ప్రశంసా పత్రం అందజేశారు ఉదయగిరి మండలం పుల్లాయపల్లి చెరవు వద్ద 20 18 ఏప్రిల్ 6న మేకలు మేపుకుంటున్న ఓ మహిళను బెదిరించి అత్యాయత్నం కేసులో చాకచక్యంగా ముద్దాయిలను అరెస్టు చేసి జైలు శిక్ష పడేందుకు కృషి చేసినందుకు ప్రశంసా పత్రం లభించిందని తెలిపారు

## పెద్దఎత్తున అక్రమంగా నిల్వచేసిన 7 లక్షల విలువగల 20 టన్నుల పిడిఎస్ గోధుమలను పట్టుకున్న ఎస్ ఓ టి బాలానగర్ పోలీసులు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :నిర్దిష్టమైన సమాచారం మేరకు సైబరాబాద్ లోని అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా %ూణూ% గోధుమలను నిలవుంచిన గోడౌన్ గుర్తించి దాడి చేయగా 7 లక్షల విలువగల %ూణూ% గోధుమలు గ గుర్తించి స్టేట్ సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్మెంట్ వారికి అప్పగించడం జరిగింది. వీటి విలువ 7 లక్షలు. వీటిని ఎక్కడినుండి సేకరించారనే విషయం పై దృష్టి పెట్టిన స్టేట్ సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

## సంగారెడ్డి జగ్గారెడ్డిని కలిసిన నీలం మధు ముదిరాజ్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ ప్రతినిధి టీ మాణిక్యం :నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా బుధవారం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈనెల 15న కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా జగ్గారెడ్డి తో పలు అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగ్గారెడ్డి మధుకు సూచించారు. ఆయన మాట్లాడుతూ పార్టీని అన్ని విధాల సంగారెడ్డి నియోజకవర్గంలో ముందంజలో మారుస్తానని నీలమ్మదు జగ్గారెడ్డికి హామీ ఇచ్చినట్టుగా తెలిసినది.



## శ్రీ సరస్వతీ విద్యా మందిర్ జవహర్ నగర్ లో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న సోమారపు లావణ్య అరుణ్ కుమార్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: ఈరోజు స్థానిక జవహర్ నగర్ బుధవారం మాఘ శుద్ధ పంచమి సరస్వతీ మాత జన్మదినం సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యా మందిర్ జవహర్ నగర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 35 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల అధ్యక్షులు శ్రీమతి సోమారపు లావణ్య అరుణ్ కుమార్ పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించి మరియు గాయత్రీ యజ్ఞంలో పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ మాఘ శుద్ధ పంచమి వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం జరుపుకోవడం అనాధిగా వస్తున్నదని, ఈ రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చెయిస్తే పిల్లలు ఉన్నత విద్యావంతులౌతారని, వారిలో సర్వాంగీణ వికాసం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో విద్యాపీఠం ఆధ్వర్యంలో దాదాపు 200 పాఠశాలలు నడుస్తున్నాయని, శిక్షణ పొందిన నైపుణ్యత కలిగిన ఉత్తమ ఆచార్యులచే విద్యా బోధన జరుగుతుందని, సంస్కృతిని సాంప్రదాయాలను, దేశ భక్తిని పెంపొందిస్తూ, అన్ని రంగాల్లో పిల్లలకు వికాసం జరిగేలా విద్యనందిస్తామని, పాఠశాలకు మళ్ళీ



పూర్వ వైభవం తీసుకువచ్చేలా అందరూ పిలల్లను చేర్పించాలని కోరారు. అక్షర స్వీకారం స్వీకరించిన పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గంధం రవీందర్, విద్యాపీఠం జిల్లా సహకార్యదర్శి గోటికార్ శ్రీనివాస్, రాచమల్ల జనార్దన్, విజయగిరి వేంకటేశ్వర్లు, రమణా రెడ్డి, ఇసంపెల్లి వెంకన్న, వేపూరి రామన్న, సాదుల లక్ష్మీనర్సయ్య, జంగ అనిల్ లతో పాటు మాతాజీలు, పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహనపై కళాజాత. మ్యాజిక్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ రవి కుమార్ :పుల్కల్ మండల పరిధిలోని ఇసాజీపేట గ్రామంలో బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది కళాబృందం చే ఆట పాటలతో అర్థమయ్యే రీతిలో తమ బ్యాంకు ద్వారా అనేక రకాల లాభాలను ప్రతి ఒక్కరు పొందాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తమ బ్యాంకులో ఇన్సూరెన్స్ తక్కువ వడ్డీలకే రుణాలు డిజిటల్ లావాదేవీల గురించి విభూది బ్రదర్స్ కళాజాత వారు. మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు కావున గ్రామ రైతులు ప్రజలు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకోకుండా తక్కువ వడ్డీకి తమ బ్యాంకు నుండి రుణాలను పొంది అధిక లాభాలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ బ్యాంకులో ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలన్నారు. ఇన్సూరెన్స్ చేసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఈ ఇన్సూరెన్స్ వారి కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సుదర్శన్. ఎఫ్ ఎల్ సి ప్రవీణ్ కుమార్ .ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ .రఘు. బ్యాంకు మిత్ర మున్నూరు భవాని. కళాజాత బృందం సభ్యులు . గ్రామ ప్రజలుపాల్గొన్నారు.



# బీఆర్ఎస్ వి ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ముందు నిరసన కార్యక్రమం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గోదావరిఖని సిమ్స్ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి గోదావరిఖని సిమ్స్ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీ.ఆర్.ఎస్ వి నాయకులు ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ కళ్యాణ్ శ్రీకాంత్ లు డిమాండ్ చేసారు. కోటి ఆశలతో విద్యాలయాల్లో అడుగుపెడుతున్న విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్న ర్యాగింగ్‌ను అరికట్టాల్సిందేనన్నారు. ర్యాగింగ్ సంబంధిత నేరాలను భారత శిక్షాస్మృతిలో చేర్చాలని, ర్యాగింగ్‌ను బెయిల్‌కు అనర్హమైన నేరంగా పరిగణించాలన్నారు. కఠిన చర్యలుంటేనే సీనియర్ల ముసుగులో చెలరేగిపోతున్న వికృత నేరగాళ్లకు కళ్లెం వేసే అవకాశం ఉంటుందన్నారు.




# అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: శారద నగర్ శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో నేడు అక్షరాభ్యాసం హెూమము పిల్లల సంస్కృతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి శిశుమందిర్ లో పాఠశాల అధ్యక్షుడు బంక రామస్వామి జవహర్ నగర్ పాఠశాల అధ్యక్షురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ భగవాన్ రెడ్డి సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ రమాకాంత్ జనార్ధన్ కే సావిత్రి స్రవంతి మరియు పోషకులు ఇందులో సుమారు 105 మంది పిల్లలు అక్షర శ్రీకారం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మచ్చ విశ్వాస్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. శ్రీనివాసులు ఐపిఎస్



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎం. శ్రీనివాసులు ఐపీఎస్., (డిఐజి). ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ ఐపిఎస్.,గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, ఏసీపీ వెంకటేశ్వర్లు సిఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా సీపీ ని కలసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ, ఏసీపీ లతో సమీక్ష నిర్వహించి రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు ఏ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పోషక ఆహార విలువలు ఈ కలిగిన అరటి పండ్లను అందజేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, నందానగర్ లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పోషక ఆహార విలువలు ఈ కలిగిన అరటి పండ్లను అందజేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం వారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు,చక్కటి ఆరోగ్యాన్ని కూడా పెంపొందించుకోవాలన్నారు. చదువు, ఆటపాటలతోపాటు

పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. బాల్యం నుండే పోషక విలువలు కలిగిన పండ్లను సేవించాలన్నారు. ప్రతి మంగళవారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పండ్లను అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ అధ్యాపకురాలు భార్గవి రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఇమ్రాన్, అధ్యాపకురాళ్ళు పద్మజ, రజిత,మౌనిక, విజయలక్ష్మి, రమ్యశ్రీ, కృష్ణవేణి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.



# కాంతి హైస్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

ఆర్మూర్ ఫిబ్రవరి 14 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలో గల కాంతి హైస్కూల్లో బుధవారం రోజున వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు సరస్వతి అమ్మవారి పూజ మరియు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగా పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ కరెస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా 40 కి పైగా కొత్త విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం కోసం ఈరోజు పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్నారని, మాపైన ఇంత నమ్మకాన్ని ఉంచి మమ్మల్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతో శ్రమకోర్చి ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తూ పిల్లల చదువులను నిరాటంకంగా సాగేందుకు సహకరిస్తున్న ఉపాధ్యాయ బృందానికి గంగారెడ్డి అభినందనలు తెలిపారు. వచ్చే వారంలో జరగబోయే గ్రాండ్ పేరెంట్స్ డే మరియు మదర్స్ డే గురించి కూడా తెలిపారు.





# శంకర్‌పల్లి నూతన కమిషనర్ జి శ్రీనివాస్ కు స్వాగతం పలికిన మున్సిపల్ సిబ్బంది


శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శంకర్‌పల్లి మునిసిపల్ నూతన కమిషనర్ జి శ్రీనివాస్ బుధవారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పాత కమిషనర్ జ్ఞానేశ్వర్ కు మునిసిపల్ సిబ్బంది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సిబ్బంది సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ అంజనీకుమార్, ఆర్ఐ జయరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, వార్డు అధికారులు వీరకుమార్, నర్సింలు, చంద్రశేఖర్, మహేందర్, ప్రదీప్ రెడ్డి, సత్తయ్య, శంకరయ్య, వినోద్ కుమార్, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అనూష, ఆఫీస్ బిల్ కలెక్టర్లు ఉన్నారు



# గోదావరిఖని సమ్మక్క సారలమ్మ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్

**జాతర ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలి**

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: సమ్మక్క సారమ్మ జాతర సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం గోదావరి వద్ద సమ్మక్క సారమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ సమ్మక్క సారమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పూర్తిగా చెత్తచెదారంతో ఉన్న ఈ ప్రాంతాన్ని క్లిన్ చేయాలని అన్నారు. లక్షల మంది భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.



# కేంద్ర మంత్రి గడ్కరితో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి భేటీ

**తిరుపతి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని వినతి**

తిరుపతి, వాస్తవ తెలంగాణ : నేడు ఢిల్లీలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా శాఖామాత్యులు నితిన్ గడ్కరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మొదటగా చెన్నై నుండి అరక్కోణం, పుత్తూరు మీదుగా రహదారి విస్తరణ గూర్చి విన్నవించిన వెంటనే స్పందించి మంజూరు చేసినందుకు ఆయనకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గత కొద్ది రోజులుగా పెండింగులో ఉన్న తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ పనులను మొదలెట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలనీ కోరారు.నాయుడుపేట సమీపంలో విన్నమల గ్రామం మీదుగా 4 లైన్ల జాతీయ రహదారి -5 వెళుతుందని ప్రస్తుతం ఇది 6 లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయబోతున్నారని కి.మీ 57 ర్యాంపు-1 వద్ద పరిసర గ్రామాల ప్రజలు జాతీయ రహదారికి ఇరువైపులా రాకపోకలు సాగిస్తున్నారని ఇందులో వంద మందికి పైగా విద్యార్థులు పాఠశాల, హైస్కూల్ మరియు జూనియర్ కళాశాలలకు ప్రయాణిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.గ్రామ సచివాలయం, ఆరోగ్య క్లినిక్, రేషన్ దుకాణం, దేవాలయాలు, ప్రైవేట్ కంపెనీలు వంటి వివిధ గమ్యస్థానాలకు చేరుకోవడానికి జాతీయ రహదారిని సుమారు రెండు వేల మంది



ప్రతి నిత్యం దాటుతున్నారని ప్రతి సంవత్సరం అనేక మంది విద్యార్థులు మరియు గ్రామస్తులు రోడ్డు ప్రమాదాలలో తమ ప్రాణాలను కోల్పోతున్నారని మరియు రహదారిపై ప్రమాదాల కారణంగా గాయపడ్డ వారు కూడా గణనీయంగా ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నాలుగు లేన్ల జాతీయ రహదారిని 6 లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతుందనే ఆందోళన సర్వత్రా నెలకొందని అందువలన ర్యాంప్-1 వద్ద అండర్‌పాస్ ఏర్పాటు చేసేందుకు వీలైనంత త్వరగా అవసరమైన

# శ్రీ సరస్వతి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

## - ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్, ఫిబ్రవరి 14, వాస్తవ తెలంగాణ న్యూస్ :వసంత పంచమి సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని శ్రీ సరస్వతి మాత ఆలయంలో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ ,ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీవన్ ,మాజి కౌన్సిలర్ పుల నర్సయ్య, జిమ్మి రవి , రాజు భాయ్ ,నల్ల రవీందర్ రెడ్డి ,భుపేందర్, రవి,నటరాజ్, ఎస్ కె బబ్లూ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది




# పిరమిడ్ మహాశక్తి క్షేత్రం వేదిక నిర్మాణం కొరకు విరాళాన్ని అందించిన బొడ్డు దయానంద్ శారద దంపతులు

ఆర్మూర్ ఫిబ్రవరి 14 వాస్తవ తెలంగాణ న్యూస్ :సుప్రసిద్ధ దేవస్థానం సిద్దుల గుట్ట ఆర్మూర్ నందు నిర్మిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం నిర్మాణంలో భాగంగా వేదిక( స్టేజ్, డయాస్ ) నిర్మాణం కొరకు 51,000 /-( యాభై ఒక్క వేల) రూపాయల విరాళాన్ని విశ్రాంత జిల్లా పంచాయతీ అధికారి, సీనియర్ పిరమిడ్ మాస్టర్ బొడ్డు దయానంద్ శారద దంపతులు పిఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ బి. సాయికృష్ణా రెడ్డి కి చెక్కు ద్వారా అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ విశ్వ కళ్యాణం కొరకు సిద్ధుల గుట్టపై నిర్మించడం గొప్ప విషయమని ఎందరో మందిని శాఖహారు లు గా, ధ్యానులుగా తీర్చిదిద్దడం కొరకు చేస్తున్న కృషి అభినందనీయమని ఈ పిరమిడ్ ధ్యాన మందిరం నిర్మాణం కొరకు నా వంతు విరాళం అందించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని బొడ్డు దయానంద తెలిపారు



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028